క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో రవీందర్‌రావు, శ్రవణ్‌కుమార్ తదితరులు

జియాగూడ: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జాన్స్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ధూల్‌పేట్‌లోని వేద ప్రచార్ ప్రబోధ్ గరల్స్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున ధూల్‌పేట్, రహింపురా ప్రాంతాలకు చెందినవారు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రవీందర్, కార్యదర్శి తోట శ్రవణ్ కుమార్, కోశాధికారి ప్రమోద్ గోపిశెట్టి, కాటిగర్ శంకర్‌రావు, లక్ష్మణ్ సింగ్, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నిఖత్ జరీన్‌ను సన్మానిస్తున్న మీర్ ఫిరాసత్ అలీ బాఖ్రీ

చార్మినార్: 2022 అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్స్ వింగ్స్‌లో వరల్డ్ చాంపియన్‌గా గోల్డ్ మెడలిస్ట్, అర్జున అవార్డు పొందిన నిఖత్ జరీన్‌ను పాతబస్తీకి చెందిన బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాఖ్రీ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నిఖత్ జరీన్ తండ్రి మహ్మద్ జమీల్ అహ్మద్, సోదరి అఫ్నాన్ జరీన్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం



వేడుకల్లో పాల్గొన్న రమేష్, అరుణ తదితరులు

అబిడ్స్: మంగళ్‌హాట్ పూసలబస్తీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవం నిర్వహించారు. శనివారం ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఈ కల్యాణ వేడుకలు చేపట్టారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ కోలా రమేష్, మాజీ కార్పొరేటర్ ఆవుల అరుణ, కమిటీ ప్రతినిధులు అరుణ్, శేఖర్, ఎస్.శ్రీనివాస్, సత్యనారాయణ, కోలా దీపక్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చార్మినార్: లలితాబాగ్ హిందూ శ్మశాన వాటిక ఓల్డ్ సిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు, దశరథ్, సదానంద్, మల్లేష్, బాబురావు, నాగేశ్వర్‌రావు, శివకుమార్, అధ్యక్షుడిగా అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులుగా భిక్షపతి, రాజు, రాజుపటేల్, రాజేశ్, పెంటయ్య, లవకుమార్, కైలాస్, ప్రధాన కార్యదర్శులుగా రమేశ్‌కుమార్‌యాదవ్, లక్ష్మణ్, మధుసూదన్‌గౌడ్, రాఘవేంద్రరాజు, కృష్ణ, యాదగిరి, కార్యదర్శులుగా విజయ్‌కుమార్, లక్ష్మీకాంత్, నరేందర్‌రెడ్డి, మహేశ్, సుశీల్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా సత్యనారాయణ, సాయిరాం, శ్రీహరి, దర్శన్‌యాదవ్, ఓంప్రకాశ్, నరేశ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గోవింద్, కుశాల్, నరేశ్, ఐలేష్, అనిల్‌కుమార్, అర్జున్, అనిల్, కార్యవర్గసభ్యులు సంతు, విశాల్, కరణ్, బాబురావు, అజయ్ ఎన్నికయ్యారు.

ఎక్స్‌ప్రెస్ వే పై యథేచ్ఛగా..

రాజేంద్రనగర్: పి.వి.నర్సింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై ద్విచక్ర వాహనదారులు యథేచ్ఛగా ప్రయాణం చేస్తున్నారు. కేవలం కార్లకు మాత్రమే ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై అనుమతి ఉండగా కొందరు ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ రద్దీ నుంచి తప్పించుకునేందుకు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. గతంలో సరోజినీదేవి కంటి ఆసుపత్రి నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు 11 కిలోమీటర్ల మేర భారీ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. ట్రాఫిక్ జామ్‌ను నివారించేందుకు నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రయాణించేందుకు దీనిని ఏర్పాటు చేశారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై కేవలం కార్లకు మాత్రమే అనుమతి ఉంది. భారీ వాహనాలు, బస్సులు, ట్రక్కులు, ద్విచక్ర వాహనాలను నిషేధించారు. కానీ ప్రతి రోజు ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. 80–100 కిలోమీటర్ల వేగంతో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో ద్విచక్ర వాహనదారులు అడ్డంగా వస్తుండడంతో అసౌకర్యం కలుగుతోంది. ప్రమాదాలు జరగకముందే పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కార్ల యజమానులు కోరుతున్నారు.ఉప్పర్‌పల్లి, శివరాంపల్లి ప్రాంతాల్లో గతంలో ద్విచక్ర వాహనాలు ఈ ఎక్స్‌ప్రెస్ వేపై ప్రయాణిస్తు మృత్యువాత పడ్డ సంఘటనలు గుర్తు చేస్తున్నారు. ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



వేడుకల్లో పాల్గొన్న విద్యావేత్త, చైర్మన్ జితేందర్ సింగ్



జోషి గల్లీ కేటీఎస్ వద్ద ముగ్గులు వేస్తున్న యువతులు



పతంగులతో చిన్నారులు

అబిడ్స్: సంక్రాంతి సంబరాలు గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా రిలయన్స్ హైటెక్ స్కూల్ విద్యార్థులు జోరుగా నిర్వహించారు. స్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాలుపొంగించి నృత్యాలు చేశారు. విద్యావేత్త, రిలయన్స్ విద్యాసంస్థల చైర్మన్ జితేందర్ సింగ్ సంక్రాంతి సంబరాలను ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులకు తెలుగు పండగలపై, సాంకృతి సంప్రదాయాలపై అవగాహన కలిగే విధంగా సంబరాలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పెద్ద ఎత్తున విచ్చేసి కూరగాయల స్టాళ్లతో పాటు వేడుకలను తిలకించారు. ఈ కార్యాక్రమంలో ప్రిన్సిపాల్ గరిమా ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్‌లో..

అబిడ్స్: సంక్రాంతి సంబరాలు జోరుగా నిర్వహించారు. భోగి వేడుకల రోజు పిల్లలు, పెద్దలు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ పతంగులను ఎగరవేశారు. ఎటుచూసినా భవనాలపై పిల్లల కేరింతలు అలరించాయి.



మంత్రి తలసానితో కలిసి కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఆనంద్‌కుమార్‌గౌడ్

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీ: సంక్రాంతిని పురస్కరించుకుని శనివారం భోగి పండగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేకువజామునే సాంప్రదాయ వస్త్ర ధారనతో భక్తులు సమీప ఆలయాలకు వెళ్లి గోద రంగనాయకుల కల్యాణాన్ని నిర్వహించారు. మనుమళ్లు, యనుమరాళ్లకు అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. విజయనగర్‌కాలనీ హనుమాన్ ఆలయం, దేవునికుంట వేంకటేశ్వర ఆలయం, ఆసీఫ్‌నగర్ దాయిబాగ్ హనుమాన్ బాలాజీ హనుమాన్ ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో గోదా కల్యాణం నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.



భోగిపండ్లు పోస్తున్న దృశ్యం

గోల్కొండలో..

గోల్కొండ: సంక్రాంతి అంటే పతంగుల పండుగ అంటూ యువకులు అంటారు. సంక్రాంతిని పురస్కరించుకుని శనివారం పతంగుల అమ్మకాలు జోరుగా సాగాయి. మరోవైపు షేక్‌పేట్, గోల్కొండ, నానల్‌నగర్, కార్వాన్ తదితర ప్రాంతాల్లో పతంగుల పోటీలు పెద్ద ఎత్తున జరిగాయి. యువకులు పెద్ద సంఖ్యలో పతంగుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువకులు గ్రూపులుగా ఏర్పడి పోటాపోటీగా పతంగుల పోటీల్లో పాల్గొన్నారు. మరోవైపు పతంగి, మాంజాల విక్రయాలు జోరుగా సాగాయి.

జియాగూడలో..

జియాగూడ: జియాగూడలో భోగి పండగను పురస్కరించుకుని ఇళ్ల ముందు మహిళలు, యువతులు ముగ్గులను వేశారు.

కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో..

సుల్తాన్‌బజార్: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో స్థానికులకు గాలిపటాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పతంగుల పండగ పేరుతో ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



గాలిపటాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



గోల్కొండలో పతంగులతో యువకులు



సంక్రాంతి ముగ్గులను వేస్తున్న మహిళలు

‘గరికపాటి’కి భారత్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు



గరికపాటి నర్సింహారావుకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న కేవీ.రమణారావు తదితరులు

గన్‌ఫౌండ్రీ: పద్మశ్రీ గరికపాటి నర్సింహారావుకు భారత్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ మేరకు శనివారం భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు కేవీ.రమణారావు ఆయనకు ధ్రువపత్రాన్ని అందజేశారు. గరికపాటి మాట్లాడుతూ.. భారత్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

సీఎస్‌ను కలిసిన తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్



డబీర్‌పురా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారిని తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాములు, సెక్రటరీ జనరల్ ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

మకర జ్యోతి దర్శనం

గౌలిపురా: సంక్రాంతి భోగి పండగను పురస్కరించుకొని గౌలిపురా డివిజన్ శ్రీరాంనగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై మకర జ్యోతిని దర్శించుకునేందుకు అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకుముందు అయ్యప్ప స్వాములు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.

వ్యాపారాభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి



ప్రారంభోత్సవంలో మంత్రులు తలసాని, మహమూద్ అలీ తదితరులు

చార్మినార్: రాష్ట్రంలో వ్యాపారాభివృద్ధికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పిస్తుందని రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాభివృద్ధి జరిగితే ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. రెడ్ రోజ్ గ్రూపు ఆఫ్ కంపెనీ చైర్మన్ సయ్యద్ హమీదుద్దీన్ ఆధ్వర్యంలో ఫలక్‌నుమాలో కొత్తగా ఏర్పాటు చేసిన మొట్టమొదటి రెడ్ రోజ్ మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాతబస్తీలో వినియోగదారులకు ఎంతో సౌకర్యంగా ఉండే విధంగా విశాలంగా అతి పెద్ద మార్ట్‌ను ఏర్పాటు చేయడం పట్ల రెడ్ రోజ్ గ్రూపు ఆఫ్ కంపెనీ చైర్మన్ సయ్యద్ హమీదుద్దీన్ వారు అభినందించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మోజం ఖాన్, రెడ్ రోజ్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్‌లు సయ్యద్ వికారుద్దీన్, ముజీబ్ ఉల్ రెహమాన్, సమీ ఉల్ రెహమాన్, ఇమ్రానుద్దీన్, ఇర్ఫానుద్దీన్, జిషానుద్దీన్‌లతో పాటు మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ రాకేశ్ తివారీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీసుల పనితీరు భేష్



గోల్కొండ: తెలంగాణ పోలీసుల పనితీరు అత్యుత్తమంగా ఉందని తెలంగాణ రాష్ట్ర సీఐడీ చీఫ్ మహేష్ భగవత్ అన్నారు. గోల్కొండ పీస్ అండ్ మైత్రి కమిటీ అధ్యక్షుడు ఎస్.రాజు వస్తాద్ శనివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన సీఐడీ పదవీ బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు.

సంక్రాంతి జాతర ఉత్సవాలు ప్రారంభం

గోల్కొండ: నానల్‌నగర్ తిరుపల్లిగడ్డలోని శ్రీ కోవెల రంగనాయకస్వామి ఆలయ సంక్రాంతి జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఈ. శ్రీనివాసరాజు స్వామివారికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మహిళల కోసం నిర్వహించిన రంగోలి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమారపు జనార్దన్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఈఓ శ్రీనివాసరాజు తదితరులు



మినీ మారథాన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఉత్సాహంగా ఆర్మీ డే

గోల్కొండ: 75వ ఆర్మీడే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా జరిగాయి. గోల్కొండ ఆర్టీలరి సెంటర్‌లో మిలటరీ అధికారులు 10 కి.మీ. మినీ మారథాన్‌ను నిర్వహించారు. ఈ మినీ మారథాన్‌లో 600 మంది అగ్నివీర్స్, 300 మంది సైనికులు పాల్గొన్నారు. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ ఉన్నతాధికారి మాకన్‌సింగ్ అథ్లెటిక్ స్టేడియంలో జెండా ఊపి మారథాన్‌ను ప్రారంభించారు. సైనికుల్లో నూతన ఉత్తేజం కలిగించడంతో పాటు వారిలో దేశ భక్తిని పెంపొందించాడనికి ఈ ర్యాలీని నిర్వహించామని ఆయన తెలిపారు. సైనికుల్లో నెవర్ సే డై స్పిరిట్‌తో పాటు ఫిట్‌నెస్‌ను పెంపొందించడానికి ఈ మారథాన్‌లు తోడ్పడుతాయని ఆయన అన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ మినీ మారథాన్‌లో 900 మంది పాల్గొని ఎంతో ఉత్సాహంగా ముందుకు సాగారు. చివరిగా సామూహిక జాతీయ గీతాలాపనతో సాగింది.

విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి



వేడుకల్లో పూల ఆంథోని డీడీ, రేవ్ బ్రదర్ జాన్ కలార్కల్, ప్రిన్సిపాల్ రేవ్ బ్రదర్ షజాన్ ఆంథోని

అబిడ్స్: విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ఆర్చ్ డైయోసెస్ ఆఫ్ హైదరాబాద్, ఆర్చ్ బిషప్ పూల ఆంథోని డీడీ, మోంట్‌ఫోర్ట్ బ్రదర్స్ ఆఫ్ సెయింట్ గ్యాబ్రియల్, రోమ్ సుపీరియర్ జనరల్, రేవ్ బ్రదర్ జాహ్న్ కల్లారకల్ పేర్కొన్నారు. అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల వార్షికోత్సవం, ప్లాటీనం జూబ్లీ వార్షికోత్సవాన్ని ప్రారంభించి ప్రసంగించారు. నాటి నుంచి నేటి వరకు లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ప్రతి రంగంలో తీర్చిదిద్దుతూ విశ్వవ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. ప్రిన్సిపాల్ రేవ్‌బ్రదర్ షాజాన్ ఆంటోని మాట్లాడుతూ.. నర్సరి నుంచే విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ వారిని క్రమశిక్షణతో కూడిన విలువలను నేర్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రోటోకాల్ అడిషనల్ సెక్రటరీ అరవిందర్ సింగ్, గార్డియేన్ ఆఫ్ ఎస్‌పీఎల్ బాయ్స్ సిల్వరాజ్ హరీ, మదర్ ఆఫ్ ఎస్‌పీఎల్ గరల్స్ సునీతతో పాటు పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సొడమ్మ జాతర ప్రారంభం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో సొడమ్మ జాతర ప్రారంభమైంది. అమ్మవారికి శనివారం తెల్లవారు జామున ప్రత్యేక అభిషేకంతో జాతరను ప్రారంభించారు. మొదటగా బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. ఐదురోజుల పాటు ఈ జాతరను నిర్వహిస్తారు. జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. రాజేంద్రనగర్ పోలీసులు ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.



అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు

గోల్కొండ: అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయిస్తున్నాని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం కార్వాన్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు మేరాజ్ కాలనీలోని ఆయన కార్యాలయానికి వచ్చిన తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ పనులకు ప్రాధాన్యతనిస్తూ వాటిని పూర్తి చేయిస్తున్నానని అన్నారు. వచ్చే వేసవిలో అన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయించానని ఎమ్మెల్యే తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



హరీష్

లంగర్‌హౌస్: ఉద్యోగానికి వెళ్లిన స్విగ్గీ డెలివరీ బాయ్ కనిపించకుండా పోయిన ఘటన లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. హరిదాస్‌పురలో నివాసముండే బోగి మల్లిక, బోగి హరీష్ 2018లో ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. హరీష్ స్విగ్గీలో ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 9న డ్యూటీ ఉందని చెప్పి తెల్లవారుజామున 5 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లాడు. రోజంతా పలుమార్లు తన భార్య ఫోన్ చేస్తే ఫుడ్ డెలివరీ చేస్తున్నాని చెప్పాడు. అదేరోజు రాత్రి 7గంటల నుంచి అతని ఫోన్ కలవట్లేదు. తెలిసిన వారి వద్ద ఆరాతీసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆమె లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కళ తప్పిన రోడ్లు!



బంజారాహిల్స్: సంక్రాంతి పండుగ సందర్భంగా గడిచిన మూడు రోజులుగా నగరవాసులు పల్లెల బాటపట్టారు. దీంతో నగరంలో శనివారం నుంచే రోడ్లపై జన సంచారం తగ్గడంతో బోసిపోయి కనిపించాయి. నిత్యం రద్దీగా కనిపించే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజగుట్ట, ఖైరతాబాద్ రహదారులపై వాహనాల రాకపోకలు తగ్గడంతో కళ తప్పాయి. కర్ఫ్యూ విధించారా అన్న రీతిలో రోడ్లు కనిపించాయి.

అశ్రునయనాలతో దేవర కరుణాకర్ అంత్యక్రియలు

గోల్కొండ: బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందిన గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ అంత్యక్రియలు శనివారం కార్వాన్ హిందూ గణేష్ ఘాట్ శ్మశాన వాటికలో పూర్తయ్యాయి. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు అశ్రునయనాలతో తమ నాయకుడికి నివాళులర్పించారు. ఉదయం 11గంటలకు ప్రారంభమైన అంతిమయాత్రలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ ఉపాధ్యక్షులు డీకే.అరుణ, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.



కరుణాకర్‌కు నివాళులర్పిస్తున్న అభిమానులు



కరుణాకర్ అంతిమ యాత్ర